# నగర పంచాయతి :: కల్వకుర్తి

ఫైల్ నెం . జి1/72/ 2013 తేది : 12.6.2013

<u>ప్రియాంబుల్ :-</u>

విషయము :- నగరపంచాయతి కల్వకుర్తి -పట్టణ ప్రణాళికా విభాగము - పట్టణ ప్రణాళికా విభాగములో వసూలు చేయబడు భవన నిర్మాణ అనుమతి ఫీజులు,లేఆవుట్ ఫీజులు, వీధి ఆక్రమణలపై వసూలు చేయు ఆక్రమణల ఫీజు, తాత్కాలిక ప్రకటనలపై ఫీజు మరియు ఇతర సంబందిత ఫీజులు మరియు చార్జీలు సవరించి సూచించిన విధముగా వసూలు చేయుటకు శ్రీయుత డైరెక్టర్ ఆఫ్ టౌన్ & కంట్రీ ప్లానింగ్ , హైదరాబాద్ గారు సూచించిన విధముగా కౌన్సిల్ యొక్క ఆమోదము కొరకు సమర్పించుట - గురించి.

నిర్దేశ్యము :- శ్రీయుత డైరెక్టర్ ఆఫ్ టౌన్ & కంట్రీ ప్లానింగ్ ,హైదరాబాద్ గారి లేఖ నెం. 2075/ 2013/పి తేది: 20.02.2013ను అనుసరించి.

శ్రీయుత డైరెక్టర్ ఆఫ్ టౌన్ & కంట్రీ ప్లానింగ్, హైదరాబాద్ గారి లేఖ నెం. 2075/2013/పి తేది: 20.02.2013 పరిశీలించగలరు. అట్టి లేఖలో వారు రాష్ట్రంలోన అన్ని మున్సిపల్ కార్పోరేషన్లు, మున్సిపాలిటీలు మరియు నగరపంచాయతి టౌన్ ప్లానింగ్ విభాగములో వసూలు చేయబడు ఫీజులు ఒక క్రమ పద్దతిలో కాకుండా మున్సిపాల వారిగా వివిధ తేడాలతో వసూలు చేయుచున్నారని అట్టి వాటిని సవరించి రాష్ట్ర వ్యాప్తంగా ఒక క్రమ పద్దతిలో ఒకే రకమైన టౌన్ ప్లానింగ్ ఫీజులు వసూలు చేయవలసిన అవసరము ఉన్నదని తెలిపిఉన్నారు. ఆవిధముగా వారు రాష్ట్రములోని అన్ని కార్పోరేషన్లను మరియు మున్సిపాలిటీలను (4) గ్రూపులుగా విభజించి ప్రతి గ్రూపులోని అన్ని మున్నిపాలిటిలలో టౌన్ ప్లానింగ్ విభాగములో వసూలు చేయబడు అన్ని ఫీజులు మరియు చార్జీలను ఒకే రకముగా ఉండునట్లు సవరించి అట్టి ఫీజులను మరియు చార్జీలను కౌన్సిల్ అనుమతితో వసూలు చేయుటకు కోరియున్నారు. ఇట్లు వసూలు చేయబడిన ఫీజుల మరియు చార్జీల ద్వారా పట్టణములో అనేక మౌలిక సదుపాయములు మరియు అభివృద్ధి పనులు చేపట్టి పట్టణ ప్రజలకు సేవలు అందించుటకు అవకాశము ఉండునని తెలిపియున్నారు.

The Betterment Charges, Site Approval Charges, Sub-Division Charges and Open Space Contribution Charges on plot area shall be collected where the sites are abutting to public road and not covered by Approved Layouts / Approved Sub- Divisions and not having previously Sanctioned plan as prescribed under Sl.No.1&3 of schebule.

కావున డైరెక్టర్ ఆఫ్ టౌన్ & కంట్రీ ప్లానింగ్, హైదరాబాద్ గారు సవరించి టౌన్ ప్లానింగ్ ఫీజులు మరియు చార్జీలను కల్వకుర్తి యందు కూడా వసూలు చేయుటకు మున్సిపల్ కౌన్సిల్ / ప్రత్యేక అధికారి గారి ఆమోదము కొరకు సమర్పించనైనది.

టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్
నగరపంచాయతి కల్వకుర్తి.

కమీషనర్
నగరపంచాయతి కల్వకుర్తి.

ప్రత్యేక అధికారి
నగరపంచాయతి కల్వకుర్తి.

తీర్మానం నెం. 14 తేది: 20.06.2013
ఆమోదించనైనది.

ప్రత్యేక అధికారి
నగరపంచాయతి కల్వకుర్తి.